ఎయిమ్స్‌లో నిర్మలా సీతారామన్ చేరిక

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అస్వస్థతకు గురయ్యారు. వైరల్ ఫీవర్ లక్షణాలతో బాధపడుతున్న ఆమె సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఆస్పత్రిలోని ఓ ప్రైవేటు వార్డులో చేరినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని, సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నాయి.

రష్యా ఎయిర్‌ఫీల్డ్‌పై ఉక్రెయిన్ దాడి

- ముగ్గురు మృతి

మాస్కో : రష్యాలోని సరతొవ్ ప్రాంతంలో ఎంగెల్స్ వైమానిక క్షేత్రంపై ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి జరిపిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. అత్యంత తక్కువ ఎత్తులో ప్రయాణించే ఈ యుఎవి క్షిపణిని తమ వైమానిక రక్షణ వర్గాలు కూల్చి వేశాయని, పైనుంచి పడిన శిథిలాల వల్ల ముగ్గురు ఉద్యోగులు మరణించారని తెలిపింది.

జాలి, దయ కాదు... హక్కులు అమలు చేయండి

- ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో వికలాంగుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హక్కుల పరిరక్షణకు, చట్టాలను పూర్తిస్థాయిలో అమలుకు వికలాంగ సోదరులు నినదించారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ మహాసభ ప్రారంభం సందర్భంగా దేశంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి తరలివచ్చిన వికలాంగులు ప్ల కార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ సోమవారం ఇందిరాపార్కు వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. "జాలి, దయ, కరుణ మాకొద్దు... మా హక్కులు మాకు కావాలి, వియ్ వాంట్ జస్టిస్.., మోడీ ప్రభుత్వమా..వికలాంగులపై నిర్లక్ష్యమా?" అంటూ వికలాంగులు చేసిన నినాదాలతో ధర్నాచౌక్ ప్రాంతం మార్మోగింది. వారికి సంఘీభావంగా పలు ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎన్‌పిఆర్‌డి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య మాట్లాడుతూ ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ రూ. పది వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బధిరులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ఉపాధ్యాయలను ఎందుకు నియమించడం లేదని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు, రైల్వే, ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. హెలెన్ కిల్లర్ విద్యా సంస్థల చైర్మన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వికలాంగుల రక్షణ కోసం 2016లో వచ్చిన చట్టం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదన్నారు. వికలాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నతనంలోనే వికలాంగత్వాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. పుట్టినవెంటనే పిల్లలకు పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రూ. మూడు వెలు సరిపోవడం లేదని, వారికి నాణ్యమైన విద్య అందిస్తే వారే పది మందికి ఉపాధి ఇస్తారని తెలిపారు. చెవిటి, మూగ పిల్లలకు సరైన సమయంలో విద్యను అందించాలని, తల్లిదండ్రుల ధోరణిలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జాతీయ ఉపాధ్యక్షులు య్రూన్సీరాణి, కేంద్ర కమిటీ సభ్యులు సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

NPRD 3rd Conference
Issue of Antayodaya Anna Yojana cards to all disabled. Consider disabled as an independent family unit.
వికలాం
రూ.10 వేలకు

ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తున్న వికలాంగులు

సిరియాలో ఆత్మాహుతి దాడి

- ఆరుగురు సైనికులు మృతి

బీరుట్ : సిరియాలోని రక్కా ప్రాంతంలో సోమవారం జరిగిన ఇస్లామిక్ స్టేట్ ఆత్మాహుతి దాడిలో ఆరుగురు సైనికులు మృతి చెందారు. ఈ దాడిలో ఒక ఆత్మాహుతి బాంబర్ మరణించగా, మరొకరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కుర్దిష్ నేతృత్వంలోని ఒక భద్రతా దళంపై ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. సిరియాలో 2014 వరకూ ఇస్లామిక్ స్టేట్ బలంగా ఉండేది. సిరియాలో అనేక భూభాగాలను స్వాధీనం చేసుకుంది. 2019 నుంచి ఇస్లామిక్ స్టేట్ ప్రభావం తగ్గుతూ వస్తోంది. దీంతో ఈ తరువాత నుంచి గెరిల్లా, ఆత్మాహుతి తరహా దాడులకు ఇస్లామిక్ స్టేట్ పాల్పడుతోంది. జనవరిలో ఈశాన్య సిరియాలోని హసాకా పట్టణంలోని జైలుపై ఇస్లామిక్ స్టేట్ జరిపిన దాడిలో దాదాపు 500 మంది మరణించారు.

ICICI Home Finance | కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా

శాఖ కార్యాలయం: 2అంతస్తు, 40-10129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమతా గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

[**రూల్ 8(6)కు నిబంధన చూచుట**]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యురీటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	లక్ష్మి నంద్యాల (రుణగ్రహీత) నరసింహారావు నంద్యాల (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHVJW00001283319	డో.నం.12-119 వద్ద, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-1 1వ అంతస్తు, సాయి తేజస్వని నిలయం, శివార్ అమరాజు వీధి, హనుమాన్ నగర్, రామవరప్పాడు, విజయవాడ-521108	Rs. 34,19,079/- 16th Dec, 2022	Rs. 16,68,000/- Rs. 1,66,800/-	20th Jan, 2023 11:00 AM-03:00 PM	25th Jan, 2023 02:00PM-03:00PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 24 జనవరి, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 24 జనవరి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 24 జనవరి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి తూర్పు గోదావరి వద్ద చెల్లించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 27 డిసెంబర్, 2022,
ప్రదేశం: విజయవాడ.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రాజ్‌ఘాట్‌లోని మహాత్మా గాంధీ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్‌గాంధీ

గాంధీ, మాజీ ప్రధానులకు రాహుల్ నివాళి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహాత్మా గాంధీతో పాటు మాజీ ప్రధానులు, ఇతర ప్రముఖులకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. సోమవారం ఉదయం రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి, శాంతి వన్ వద్ద జవహర్‌లాల్ నెహ్రూకి, విజయ్ ఘాట్ వద్ద లాల్ బహదూర్ శాస్త్రికి, శక్తి స్థల్ వద్ద ఇందిరా గాంధీకి, వీర్ భూమి వద్ద రాజీవ్ గాంధీకి, స్మృతి స్థల్ వద్ద వాజ్‌పేయి, కిసాన్ ఘాట్ వద్ద చరణ్ సింగ్, సమత స్థల్ వద్ద జగ్జీవన్‌రామ్ సమాధుల వద్ద నివాళులర్పించారు. ఐదు డిగ్రీల తీవ్రమైన చలిలో కేవలం టీ-షర్టు, ప్యాంటుతో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు చలిని తట్టుకోవడంపై మీడియా అడిగిన ప్రశ్నలకు రాహుల్ గాంధీ స్పందిస్తూ "చలిగా అనిపించడం లేదా! అని నన్ను అడుగుతూనే ఉన్నారు. కానీ, రైతు, కార్మికుడు, పేద పిల్లలను ఈ ప్రశ్న ఎందుకు అడగరు" అని బదులిచ్చారు. "నేను 2,800 కిలోమీటర్లు నడిచాను, కానీ అది పెద్ద విషయం కాదని నేను నమ్ముతున్నాను. రైతులు, వ్యవసాయ కూలీలు, ఫ్యాక్టరీ కార్మికులు ప్రతిరోజూ చాలా నడుస్తారు. నిజానికి భారతదేశం మొత్తం" అని అన్నారు.

పదేళ్లలో 690సార్లు ఇంటర్‌నెట్ షట్‌డౌన్‌లు!

- గతేడాదే 101 సార్లు
- బాగా దెబ్బతిన్న కాశ్మీర్
- ఎస్‌ఎఫ్ఎల్‌సి నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ : గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా ఇంటర్‌నెట్ షట్‌డౌన్‌ల సంఖ్య విపరీతంగా 690కి పెరిగింది. వీటిలో గతేడాదిలోనే 101 సార్లు మూతపడ్డాయి. ఇప్పటివరకు ఈ ఏడాది 75 సార్లు షట్‌డౌన్లు విధించినట్లు సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ (ఎస్‌ఎఫ్ఎల్‌సి) తెలిపింది. దాతల విరాళాలతో కొనసాగే న్యాయపరమైన సేవల సంస్థ అయిన ఎస్‌ఎఫ్ఎల్‌సిలో లాయర్లు, విధాన విశ్లేషకులు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు ఉంటారు. డిజిటల్ ప్రపంచ స్వేచ్ఛను కాపాడేందుకు ఈ సంస్థ పనిచేస్తూ ఉంటుంది. "లెట్ ది నెట్‌వర్క్ : ఇంటర్‌నెట్ షట్‌డౌన్స్ ఇన్ ఇండియా 2022" పేరుతో ఎస్‌ఎఫ్ఎల్‌ఇసి ఒక నివేదిక వెలువరించింది. పరీక్షల్లో మోసానికి పాల్పడకుండా నివారించడం నుంచి మతోన్మాద ఉద్రిక్తతలు, తీవ్రవాదం వరకు పలు కారణాలను పేర్కొంటూ ఈ ఏడాది 75సార్లు ఇంటర్‌నెట్‌ను షట్ డౌన్ చేసినట్లు ఆ నివేదిక పేర్కొంది. ఇలా ఇంటర్‌నెట్ షట్‌డౌన్‌లు జరగడం వల్ల కలిగే ప్రభావాన్ని మానవ హక్కులు, ఆర్థిక కోణం నుంచి విశ్లేషించింది. వీటివల్ల విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి మౌలిక నిత్యావసర సేవలు ఎలా దెబ్బతింటాయో పేర్కొంది. ఇందుకోసం ఇంటర్‌నెట్ షట్‌డౌన్ ట్రాకర్ (ఐఎస్‌టి)ని ఉపయోగించింది. ఐక్యరాజ్య సమితికి చెందిన ఆర్థిక, సామాజిక మండలితో ప్రత్యేక సంప్రదింపుల హోదాను ఎస్‌ఎఫ్ఎల్ఇ డాట్ ఇన్ పొందింది. 2012 నుండి ప్రతిసారి ఇంటర్‌నెట్‌ను షట్‌డౌన్ చేసిన సందర్భాన్ని ఐఎస్‌టి గుర్తించింది. జనవరి 26న జమ్ము కాశ్మీర్‌లో తొలిసారిగా షట్‌డౌన్ విధించారని పేర్కొంది. మొత్తంగా అన్ని ఖసమయాల్లో 18మాసాలకు పైన కాశ్మీర్‌లో ఇంటర్‌నెట్ మూతపడింది. దీనివల్ల ఆర్థికంగా బాగా నష్టం వాటిల్లింది. కొన్ని కేసుల్లో కీలకమైన పరీక్షలను విద్యార్థులు రాయలేకపోయారు. కరోనా సమయంలో ఆన్‌లైన్ తరగతులే దిక్కవడంతో ఇంటర్‌నెట్‌ను షట్‌డౌన్ చేయడం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది విద్యా రంగమే కావడం గమనార్హం.

ICICI Home Finance | కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా

శాఖ కార్యాలయం: 2అంతస్తు, 40-10129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమతా గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

[**రూల్ 8(6)కు నిబంధన చూచుట**]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యురీటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కెవిఎస్ఎస్ఎస్ ప్రసాద్ (రుణగ్రహీత) కె. ధరణి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHVJW00001327445	కొత్త డో.నెం. 23-23-19, పాత డో.నెం. 23-23-19ఎ, కొత్త మూల్యాంకనం నెం. 125779, ఆర్.ఎస్.నెం. 118/3, మున్సిపల్ వార్డు నెం. 47, సత్యనారాయణపురం, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కృష్ణాజిల్లా-520011.	Rs. 46,57,268/- 16th Dec, 2022	Rs. 32,09, 790/- Rs. 3,20, 979/-	10th Jan, 2023 11:00 AM-03:00 PM	12th Jan, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 11 జనవరి, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా 11 జనవరి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా 11 జనవరి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి విజయవాడ వద్ద చెల్లించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 27 డిసెంబర్, 2022,
ప్రదేశం: కృష్ణ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ప్రాణ రక్షణే కీలకం

- కోవిడ్ నియంత్రణకు అత్యవసర చర్యలు తీసుకోవాలని జిన్‌పింగ్ ఆదేశాలు
- మహమ్మారి లెక్కలు నిలిపివేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటన

బీజింగ్ : కోవిడ్ నుంచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని చైనా అధ్యక్షుడు సి జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. జీరో కోవిడ్ విధానాన్ని సడలించిన తర్వాత ఈ నెల్లో ఒక్కసారిగా కేసులు పెరుగుతున్నాయి. రాబోయే కొద్ది మాసాల్లో దాదాపు 10లక్షల మంది కోవిడ్ కారణంగా మరణించవచ్చని అధ్యయనాలు అంచనాలు వేస్తున్నాయి. ప్రస్తుతం కేసులు పెరిగిన వేళ ఔషధాలకు తీవ్రంగా కొరత ఏర్పడుతోంది. వృద్ధులైన రోగులు, పైగా వ్యాక్సినేషన్ పూర్తిగా జరగని వారు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో అత్యవసర వైద్య సదుపాయాలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రస్తుతం చైనాలో కోవిడ్ నివారణ, నియంత్రణలు కొత్త పరిస్థితులను, కర్తవ్యాలను ఎదుర్కొంటున్నాయని జిన్‌పింగ్ పేర్కొన్నట్లు ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సిసిటివి తెలిపింది. దేశభక్తియుతమైన ఆరోగ్య ప్రచారాన్ని మరింతగా చేయాలని జిన్‌పింగ్ అన్నారు.

చైనాలో కొత్తగా ఫీవర్ క్లినిక్‌లు!

చైనాలో కోవిడ్ కేసులు పెరుగుతుండటంతో, ఫీవర్ క్లినిక్‌లను చాలాచోట్ల కొత్తగా తెరుస్తున్నారు. ముఖ్యంగా చిన్న పట్టణాలు, నగరాల్లో స్థానిక వైద్య వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచేందుకు గానూ వీటిని ప్రారంభిస్తున్నారు. వాణిజ్య ప్రాంతాల్లో ఇతర బహిరంగ స్థలాల్లో కన్సల్టేషన్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. జ్వరంతో బాధపడే రోగులకు మౌలిక మందులు ఇక్కడ ఇస్తారు. వాస్తవానికి, ఈ క్లినిక్‌లో చాలావాటిని న్యూక్లిక్ ఆసిడ్ టెస్టింగ్ బూత్‌లుగా మార్చారు. పెరుగుతున్న కోవిడ్ రోగులకు సహాయకరంగా వుండేలా చైనా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇవి కొన్ని. కోవిడ్‌కు తప్పనిసరి పరీక్షలను పెంచిన తర్వాత న్యూక్లిక్ ఆసిడ్ టెస్టింగ్ బూత్‌లను బాగా పెంచారు. దక్షిణ చైనాలోని గుయాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో రాపింగ్ కౌంటీలో మొత్తంగా 520 ఫీవర్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. తమకు లక్షణాలు కనిపించగానే స్థానికులు ఇక్కడకు వెళ్లి చికిత్స తీసుకోవచ్చు. గ్రామీణుల భద్రత కోసం మొట్టమొదటి చర్యగా కిందిస్థాయిల్లో వైద్య సేవలను అందిస్తున్నామని షేయాంగ్ కౌంటీ అధికార వెబ్‌సైట్ పేర్కొంది. మొదటి వేవ్‌లో ఇన్ఫెక్షన్ బాగా ఎక్కువగా వున్నప్పుడు ఇటువంటి చర్యల ద్వారా జ్వర బాధితులకు పటిష్టంగా వైద్య రక్షణ కల్పించడం వల్ల ప్రయోజనం కనిపించిందని పేర్కొంది. ఇటీవల కాలంలో జ్వర బాధితులు ఎక్కువ కావడంతో అనేక నగరాలు ఈ క్లినిక్‌ల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయి.

లాలూపై అవినీతి కేసు మళ్లీ విచారణ

- మోడీ సర్కారు కక్షసాధింపు

న్యూఢిల్లీ : బీహర్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి నాయకులు లాలూ ప్రసాద్ యాదవ్‌పై అవినీతి కేసును సిబిఐ మళ్లీ విచారణ ప్రారంభించింది. 2021లో మూసి వేసిన కేసును సిబిఐ మళ్లీ విచారణ ప్రారంభించడం మోడీ సర్కారు కక్షసాధింపునకు నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. యుపిఎ ప్రభుత్వ పాలనలో రైల్వే శాఖ మంత్రిగా లాలూ ప్రసాద్ ఉన్న సమయంలో రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసు ఇది. ఈ కేసు విచారణను 2018లో ప్రారంభించిన సిబిఐ 2019లో దీనిని ముగించింది. బీహార్‌లో నితీశ్‌కుమార్‌కు చెందిన జెడియుతో ఆర్‌జెడి పొత్తుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల వ్యవధిలోనే సిబిఐ కేసును రీఓపెన్ చేయడం మరింత అనుమానాలకు తావిస్తోంది. నితీశ్‌కుమార్ అంతకుముందు బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance | **నమోదిత కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051

కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబై-400059
శాఖా కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
ఏదైతే

దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత/ (రుణఖాతా నెం)/చిరునామా	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	మున్నంగి సాయి రాం (రుణగ్రహీత) / LHGTR00001378256	డో.నం.16-24 ఫిరంగిపురం గ్రామ పంచాయతీ ఆర్‌సిఎమ్ చర్చి వెనుక వైపు 424/బిఐసి గుంటూరు-522529. హద్దులు: ఉత్తరం: కె. శ్రీను యొక్క ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, తూర్పు: ఆర్. వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్. భౌతిక స్వాధీనతా తేది: 23-డిసెంబర్-2022	10-10-2022 Rs. 20,34,257/-	గుంటూరు బి
2.	మున్నంగి సాయి రాం (రుణగ్రహీత)/ LHGTR00001376772	డో.నం.16-24 ఫిరంగిపురం గ్రామ పంచాయతీ ఆర్‌సిఎమ్ చర్చి వెనుక వైపు 424/బిఐసి గుంటూరు-522529. హద్దులు: ఉత్తరం: కె. శ్రీను యొక్క ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, తూర్పు: ఆర్. వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్. భౌతిక స్వాధీనతా తేది: 23-డిసెంబర్-2022	10-10-2022 Rs. 85,061/-	గుంటూరు బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 27 డిసెంబర్, 2022,
ప్రదేశం : గుంటూరు.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

మతం మారిన దళితులకు

ఎస్‌సి హోదాపై కమిషన్ ఏర్పాటును సవాలు చేస్తూ

సుప్రీంలో పిటిషన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

క్రైస్తవ లేదా ఇస్లామ్ మతంలోకి మారుతున్న దళితులకు షెడ్యూల్డ్ కుల హోదాను ఇవ్వడం సాధ్యమా? కాదా? అనే అంశాన్ని పరిశీలించేందుకు త్రిసభ్య విచారణా కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. పూణేలో నమోదైన సామాజిక, విద్యా ట్రస్టు ప్రగత్ పదివిధార్ సంఘటన కార్యదర్శి ప్రతాప్ బాబూరావు పండిట్ శుక్రవారం ఈ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తాను మహర్ కమ్యూనిటీకి చెందిన షెడ్యూల్ కుల క్రైస్తవుడినని చెప్పారు. విచారణా కమిషన్ కార్యకలాపాలను నిలుపుచేయాలని, కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను రద్దుచేయాలని ఆయన కోరారు. ఈ అంశంపై 1955 నుంచి అనేక కమిషన్లను కేంద్రం ఏర్పాటు చేసిందని, ఇతర మతాల్లోకి మారిన దళితులకు ఎస్‌సి హోదాను ఇవ్వాల్సిన అవసరం వుందని ఆ కమిషన్లన్నీ ప్రకటించాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కొత్త కమిషన్ నియామకమంటే, ఇదే అంశంపై ఈ కోర్టులో పెండింగ్‌లో వున్న పిటిషన్‌పై న్యాయం త్వరగా జరగకుండా అడ్డుకోవడమే అవుతుందని ఆ పిటిషన్ పేర్కొంది. వాస్తవిక లక్ష్యంతో లేదా వాస్తవిక సమాచారంతో ఈ కమిషన్ ఏర్పడలేదని, కేవలం కొన్ని అస్పష్టమైన ఆరోపణలు లేదా వినికిడి సాక్ష్యాలతో ఏర్పాటు చేశారని తెలిపింది. దళిత క్రైస్తవులు లేదా దళిత ముస్లిములకు ఎస్‌సి హోదా ఇవ్వాలనే పిటిషనర్ వైఖరిని ఇప్పటివరకు నిర్వహించిన అధ్యయనాలు, ప్రస్తుతమున్న కమిషన్ల నివేదికలు బలపరుస్తున్నాయని ఆ పిటిషన్ వాదించింది.

నేపాల్ ప్రధానిగా ప్రచండ ప్రమాణం

ఖాట్మండు : నేపాల్ ప్రధానిగా మూడోసారి పుష్ప కమల్ దహాల్ 'ప్రచండ' సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సిపిఎన్-మావోయిస్టు సెంటర్ ఛైర్మన్ ప్రచండ కొత్త ప్రధానిగా ఆదివారం నియమితులయ్యారు. 275 మంది సభ్యులు గల ప్రతినిధుల సభలో తనకు 169మంది సభ్యుల మద్దతు వుందని పేర్కొంటూ అధ్యక్షురాలు వైద్య దేవి భండారికి లేఖను అందజేసిన తర్వాత ప్రధానిగా ఆయన నియామకం జరిగింది. శీతల్ నివాస్ వద్ద అధికారికంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలు భండారీ ఆయన చేత ప్రమాణం చేయించారు. కొత్త సంకీర్ణ ప్రభుత్వంలోని ముగ్గురు డిప్యూటీ మంత్రులు, ఇతర కేబినెట్ మంత్రులు కూడా ప్రమాణం చేశారు. నేపాలీ కాంగ్రెస్ నేతృత్వంలో ఎన్నికల ముందస్తు పొత్తు నుంచి బయటకు వచ్చి ప్రతిపక్ష నేత కె.పి.శర్మ ఓలితో ప్రచండ చేతులు కలిపిన మరుసటి రోజే ఈ నియామకం జరిగింది. ఓలి పార్టీకి చెందిన విష్ణు పాడల్‌కు ఆర్థిక మంత్రిత్వ శాఖ దక్కింది. అధిక మెజారిటీతో ప్రధానిగా నియమితులైనా, 30 రోజుల్లోగా దిగువ సభ విశ్వాసాన్ని ప్రచండ పొందాల్సి వుంటుంది.

సరిహద్దులో పాక్ డ్రోన్ స్వాధీనం

ఛండీగఢ్ : పాకిస్తాన్ నుంచి భారత్ వైపుగా వస్తున్న డ్రోన్‌ను పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్‌ఎఫ్) సిబ్బంది కూల్చివేసింది. ఆ తరువాత స్వాధీనం చేసుకుంది. అమృత్‌సర్ జిల్లాలోని రాజతల్ గ్రామం వద్ద ఒక పొలంలో ఆదివారం రాత్రి 7:40 గంటల సమయంలో డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బిఎస్‌ఎఫ్ అధికార ప్రతినిధి సోమవారం వెల్లడించారు. డ్రోన్ దొరికిన ప్రాంతంలో తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు.

హక్కుల పరిరక్షణకు విశాల ఐక్య పోరాటాలు

(మొదటిపేజీ తరువాయి)

ఖాళీగా ఉన్న వికలాంగుల కోటా పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. కార్పొరేట్లు, బడా వ్యాపారులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పింఛను పెంచమంటే బీద అరుపులు అరుస్తోందని విమర్శించారు. వికలాంగుల జనాభాను తక్కువ చూపేలా కేంద్రం గందరగోళ లెక్కలు చెబుతోందన్నారు. వికలాంగుల శక్తి, సామర్థ్యాలను వెలికి తీయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం జాతీయ స్థాయిలో ఉద్యమ రూపకల్పనకు మహాసభ మార్గదర్శనం చేయనుందని తెలిపారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ వికలాంగులకు ఐదు శాతం నిధులు ఖర్చు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం 0.0097 శాతం మాత్రమే ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వికలాంగులకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. వికలాంగ విద్యార్థులకు నష్టం చేసే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ ఉపాధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమీకరించి హక్కులను పోరాటాల ద్వారా సాధించుకుంటామన్నారు.

Chola
Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: 1వ అంతస్తు, 'దారె హౌజ్' నం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్,
చెన్నై-600001

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) కాలమ్ (సి)లో దిగువ వివరించిన స్థిరాస్తు(లు) తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన కాలమ్ (ఎ)లో చూచించబడినవి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు వసూలు చేయబడింది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా కాలమ్ (డి)లో వివరించిన విధంగా నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ తాకట్టు ఆస్తులు "ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే " పద్ధతి లో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.:

రుణగ్రహీత/తనఖాదారు(లు)/చట్టపరమైన వారసులు, చట్టపరమైన ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియకపోయినా), కార్యనిర్వాహకు(లు), నిర్వాహకు(లు), సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినప్పటి నుండి) వారికి నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) కింద కాలమ్ (ఎ)లో సూచించబడిన కేస్ కావచ్చు.

ఈ-వేలం వివరణాత్మక నియమాలు మరియు షరతుల కోసం చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ https://www.cholamandalam.com & www.auctionfocus.in లింక్‌ను దయచేసి చూడండి.

	[A]	[B]	[C]	[D]	[E]& [F]	[G]
క్ర. సం.	లోన్ ఎకౌంట్ నం. రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు) యొక్క పేర్లు	ఓ/ఎస్ కారణంగా రికవర్‌అయిన బకాయిలు(సెక్యూర్డ్ డెబ్ట్)	స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ	స్వాధీనత రకం	రిజర్వు ధర (లో) ధరావత్తు మొత్తం (లో)	వేలం యొక్క తేది మరియు సమయం
1	లోన్ అగ్రిమెంట్ నం.: X0HLGUT00002472104 1. షేక్ గౌసీ, 18-18-37/బి, ముష్టి వీధి, చిన్న బజార్, గుంటూరు-522003 2. షేక్ సదియా షబ్నా, 18-18-37/బి, ముష్టి వీధి, చిన్న బజార్, గుంటూరు-522003	రూ. 33,54,622/- (ముప్పై మూడు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) 20.04.2021 నాటికి బకాయి.	గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ డో.నం.125, ఎసి. 0.87.3/4 సెంట్లు, లేదా విస్తీర్ణం 4247 చ.గజాలు. "శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ" హద్దులు: తూర్పు: గుంటూరు నుండి అమరావతి రోడ్డు 47; దక్షిణం: ఉమ్మనేని కృష్ణ కుమారి, మరియు ఇతరుల యొక్క ఆస్తి 125; మరలా కాన్సెల్లో ఉమ్మనేని కృష్ణకుమారి యొక్క ఆస్తి, తూర్పు: కుమార్ మరియు ఇతరులు 210; మరలా డో.నం.124 స్థలం, 322, దక్షిణం పడమర ఉమ్మనేని కృష్ణకుమారి మరియు ఇతరుల యొక్క ఆస్తి 254, ఉత్తరం: వి. సుధాకర రెడ్డికి చెందిన ఆస్తి 439. ఈ సరిహద్దుల పరిధిలో 4247 చ.గజాలు. లేదా సమానమైన 3551.04 చ.మీటర్లు. అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కవర్‌చేయబడిన పరిధిలో 43.7 చ.గజాలు. (లేదా) 36.53 చ.మీటర్లు. మరియు ఆర్‌సిసి షెడ్యూల్ అనుపాతంలో "శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ" అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.110 లో, 960 చ.అడుగుల టూ బెడ్‌రూం ఫ్లాట్ క్రింది విధంగా ఇవ్వబడిన నాలుగు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	భౌతిక	Rs.23,00,000/- Rs.2,30,000/-	12.01.2023, మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (ప్రతి ఒక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ పత్రం యొక్క నిబంధనలు)

1. పరిశీలన తేది& సమయం: 09.01.2023న ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య
2. కనీస బిడ్ పెంపుదల మొత్తాలు: 10,000/-
3. ధరావత్తు మొత్తాలు దాఖలుచేయు తేది: 11.01.2023న సా॥5గం.ల వరకు.

రుణ ఒప్పందం పరంగా వర్తించే తదుపరి వడ్డీతో కలిపి, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి చెల్లింపు తేదీ వరకు చెల్లింపు మరియు/లేదా దాని అమలు అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా https://www.cholamandalam.com మరియు www.auctionfocus.in ఉద్దేశించిన బిడ్డర్లు శ్రీ. బి. గంగాధరం, మొబైల్: 8885615656, ఇ మెయిల్ ఐడి: gangadharamsr@chola.murugappa.com ద్వారా కూడా సంప్రదించవచ్చు.

తేది: 26.12.2022,
ప్రదేశం: గుంటూరు.

అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరపున